# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 08.09.2022

**శ్రీయుత కె చంద్రశేఖర్‌రావు గారు**
రాష్ట్ర ముఖ్యమంత్రి
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

**విషయం:– విద్యుత్‌రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించుట గురించి...**

**ఆర్యా!**

విద్యుత్‌రంగంలో ఇంజనీర్లు, ఓ & ఎమ్ సిబ్బంది, ఆర్టిజన్లు, పీసురేటు అన్‌మెన్ కార్మికుల నిరంతర కృషితో పాటు ప్రభుత్వ విధానం వల్ల మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. కానీ ఎంతో శ్రమ చేస్తున్న సిబ్బంది సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయి.

కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న 'విద్యుత్ సవరణ బిల్లు 2022'ను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రతిఘటించడం అభినందనీయం. అదే సందర్భంగా ఈ క్రింద పేర్కొన్న సిబ్బంది సమస్యలను సానుకూలతతో పరిశీలించి పరిష్కరించాలని కోరుతున్నాను.

1) 23,600 మంది ఆర్టిజన్లను జెఎల్‌ఎంలుగా కన్వర్ట్ చేయడానికి పరిశీలించాలి. రెగ్యులర్ చేసామని గతంలో అసెంబ్లీలో చెప్పారు. కానీ వాస్తవంగా రెగ్యులర్ కాలేదు. కొన్ని సౌకర్యాలు, జీతభత్యాలు మాత్రం కల్పించారు. సుప్రీంకోర్టు తీర్పు (2018) ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.

2) 6500 మంది పీసురేటు, అన్‌మెన్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు, కనీసం వేతనం ఇవ్వాలి. వీరికి కార్మిక చట్టాలు, హక్కులు వర్తింపజేయాలి. కనీస వేతనం అమలుచేయాలి.

3) జెన్‌కో పరిధిలో 6 ఆస్పత్రులు ఉన్నాయి. అందులో పనిచేస్తున్న వైద్య సిబ్బందిని కూడా ఆర్టిజన్‌ల మాదిరిగా జెన్‌కో యాజమాన్యమే జీతభత్యాలు చెల్లించాలి. జెన్‌కో పరిధిలోని ఆర్టిజన్‌లను జూనియర్ ప్లాంట్ అటెండెంట్ల(జెపిఏ)గా కన్వర్ట్ చేయాలి.

4) విద్యుత్‌రంగం ఉద్యోగులకు పిఆర్‌సి కోసం కమిషన్ వేసారు. కాలయాపన చేయకుండా ఉద్యోగులందరికీ 45% ఫిట్‌మెంట్‌తో జీతభత్యాలు పెంచాలని కోరుకుంటున్నారు. వాటిని ఆమోదించేవిధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

5) 1999 తర్వాత నియమింపబడినవారి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్)ను జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌కు (జిపిఎఫ్) మార్చాలి. ఈ సమస్య సుదీర్ఘకాలంగా పెండింగులో ఉంది.

పై సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ రంగంలోని జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కాంల ఉన్నతాధికారులకు అవసరమైన ఉత్తర్వులు ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి